# ఇన్‌లాండ్ లెటర్ కథలు

## ప్రేమ

"రమ్య చనిపోయింది"

ఈ వార్త విన్న రామ్మూర్తి షాక య్యాడు. నోట మాట రాలేదు. వెంటనే చేస్తున్న పనిని నిలిపి ఇంటికి బయలు దేరాడు. విశ్వనాదం కూతురు. చాలా మంచి అమ్మాయి. గుణవంతురాలు. ఆమె మంచితనమే ఆమెను తన కుమారుడు వినోద్ పట్ల ఆకర్షింప చేసింది. మొదట వారిద్దరి ప్రేమను ఇరువురు పెద్దలూ అంగీకరించారు. కాని జాతకాలు కుదరవేదు. ఇద్దరికీ పెళ్ళి చేస్తే ఒక ఏడాదిలో ఎవరో ఒకరు చనిపోతారని జ్యోతిష్కుడు చెప్పాడట.

అందుకే రామూర్తి, విశ్వనాధం ఎలా గయినా వారిరువురిని వేరు చేయాలని సంకల్పించారు. రామ్మూర్తి వేరే వూరికి ట్రాన్సఫరు చేయించుకొన్నాడు. ప్రేమి కులని ఇద్దరినీ కలవకుండా గృహ నిర్భంధంలో వుంచారు. ఈవిధంగా కష్టపడి వారిని విడగొట్టారు. ఇంతలో ఈ విధంగా జరిగింది. దారిలో



వెళుతూ ఫోన్ చేసి అసలు విషయం కనుకున్నాడు రామ్మూర్తి.

రమ్యకు బలవంతంగా వేరే పెళ్ళి చేయ సంకల్పించాడు విశ్వనాధం. దానికి వ్యతిరేకించి రమ్య ఇంటిలోంచి పారిపోయింది. దానిని పసిగట్టి విశ్వ నాధం ఏర్పాటు చేసిన మనుషులు ఆమెను పట్టుకోవడానికి ప్రయత్నిం చారు. వారి నుంచి తప్పించుకొనే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని మరణించింది.

ఈ విషయం తెలిస్తే తన కొడుకు వినోద్‌కు తెలిస్తే భరించలేడు అని ఆలోచిస్తూ ఇంటికి చేరుకున్నాడు. తన ఇంటి ముందు చాలా మంది గుమి గూడి వున్నారు. బావురు మంటూ వినిపిస్తున్నాయి ఏడుపులు. రామ్మూర్తి మనసు కీడును శంకిం చింది. అందరిని తోసుకొంటూ లోప లికి వెళ్ళి చూశాడు. ఎదురుగా తన కొడుకు వినోద్ నిర్జీవమై ఎడి వున్నాడు. రామ్మూర్తి పై పిడుగు పడిన అను భూతి. గొంతులో మాట పెగల్లేదు. అప్రయత్నంగా వినోద్ చేయిపై పడింది అతని దృష్టి. రెండు వుత్తరాలు కని పించాయి. ఆతృతగా వాటిని తీసుకు న్నాడు.

ఒకటి రమ్య రాసింది. రెండవది వినోద్ వ్రాసుకొన్న చివరి లెటర్.

"నాన్నా!

సంవత్సరం లోపు చనిపోతామని ఎవరో చెప్పిన జ్యోతిష్కుని మాటలను నమ్మి మా ఇరువురిని వేరు చేశారు. ఇష్టం లేకపోయినా నేను మా ఇద్ద రిని విడదీయడానికి అంగీకరించారు. కారణం తెలుసా?? నా వలన నా రమ్య చావ కూడదు. తను నాతో కాక పోయినా ఎవరితోనైనా సరే క్షేమంగా వుంటే చాలు. ఆమె తీపి జ్ఞాపకాలే నా జీవంగా వుంటాను అని తలచి నేను ఆమెకు దూరమయ్యాను. కాని ఆమె చావు వార్త తెలిసి నేనిక బ్రతకడం ఎంతటి తెలివి తక్కువతనమో తెల్సు కున్నాను. నాకోసం ప్రాణాలర్పించిన నా రమ్య దగ్గరికి వెళుతున్నాను. మాకిక ఏ జాతకాలు అవసరం లేదు కదూ..

సెలవు

– వినోద్.

– వి.మురళీ.

– యాదగిరి.

## నల్లతొండ

శివానంద స్వాముల వారు మానవ సేవే మాధవ సేవని నమ్మి ఎన్నో సత్కా ర్యాలు చేస్తున్న వ్యక్తి. ఆయనకు ఎన్నో మహిమలున్నాయని అందరూ చెప్పకుంటారు. అయినా అవి ఆయన ఎప్పుడూ ప్రదర్శించలేదు.

అహోబిలరావు ఓ కంట్రాక్టర్. అడ్డ దిడ్డంగా బాగా సంపాదించాడు. తనకు ఏదైనా మహిమ ఉంటే ఇంకా బాగా మేయవచ్చు అనుకుని పిల్లికి బిచ్చం పెట్టని వాడు ఆ శివానందస్వాముల వారికి పెద్ద విరాళం ఇచ్చి కాళ్ళావేళ్ళా పడి మానవాతీత శక్తులనుగ్రహించమని కోరాడు.

స్వాముల వారు చిరునవ్వుతో 'శ్రీశైలం అడవుల్లో నల్ల తొండ దొరుకు తుంది నాయనా అది సంపాదించిరా' అన్నారు.

వెంటనే మహదానందపడిపోయి 'సంపాదించాక...ఏం చెయ్యాలి స్వామీ' అని అడిగాడు ఉత్సాహంగా.

'దానిని నిప్పల్లో పడేయ్. దాని గుండెను నల్ల పిల్లి చే తినిపించు'

'ఆ తరువాత' మళ్లీ అడిగాడు అహోబలరావు.

'ఆ నల్లపిల్లిని నిప్పల్లో పడేయ్. దాని గుండెను నల్ల కుక్కచే తినిపించు. ఆ తర్వాత దాన్ని నిప్పల్లో పడేసి దాని గుండెను నల్ల మేక చే తినిపించి దాన్ని నిప్పల్లో పడేసి దాని గుండెను నల్ల కోడిచే తినిపించు. అప్పుడు ఆఖరిగా ఆ నల్లకోడిని నిప్పల్లో పడేసి దాని గుండెను నువ్వు తిను నాయనా. నీకు మాన వాతీత శక్తులు వస్తాయి' అన్నారు స్వాముల వారు.

అహోబిల రావు ఆనందపడి పోయాడు. అంతలోనే అనుమానం వచ్చింది. 'స్వామీ...తమరెన్నో మంచి పనులు చేస్తున్నారు. ఈ మానవాతీత



శక్తులుంటే ఇంకా ఎన్నో చెయ్యవచ్చు. అలాంటిది ఇది మీరే చెయ్యకుండా నాకు ఎందుకు చెప్పారు'అన్నాడు వ్యాపార ధోరణిలో.

'నిజమే నాయనా...నీకు చెప్పిన ప్రక్రియ వరకూ మానవాతీత శక్తులు వస్తాయి. ఇంతవరకూ నువ్వు చేశావో... నిన్ను నిప్పల్లో పడేసి నీ గుండెను నేను తింటాను. దాని వల్ల నాకు ఇంకా ఎక్కువ శక్తులు వస్తాయి. ఎందుకంటే నువ్వు నల్లగా వున్నావు కనుక. విడిగా నేను చేసినా పెద్దగా రావు నేను నల్లగా లేను కనుక' అన్నారు చిరునవ్వుతో.

అంతే...

తారుడబ్బాలాంటి అహోబిలరావు అమాతం స్పృహ తప్పి పడిపోయాడు.

– వి.శివకుమార్.

మద్రాస్.